


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

15 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# అంబేద్కర్‌కు నివాళులర్పించిన

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 14:-** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ వద్ద గల వారి విగ్రహానికి, రైతుబజార్ వద్ద విగ్రహానికి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయములో వారి చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలను, సమ సమాజ భారత నిర్మాణం కోసం వారు చేసిన అజరామర కృషిని త్యాగాలను గుర్తుచేసి స్మరించుకున్నారు. దళిత బహుజన సబ్బండ కులాలను అన్ని రంగాల్లో అగ్రకులాలకు ధీటుగా తీర్చిదిద్దాలనే అంబేద్కర్ ఆశయాలను గడచిన పదేండ్ల కేసీఆర్ ప్రగతి పాలన నిజం చేసి చూపించారన్నారు. రైతుబంధు, దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను కెసిఆర్ నాయకత్వంలో అందించడం వెనక అంబేద్కర్ స్ఫూర్తి ఇమిడివున్నదన్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా, దళితబంధు వంటి విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు కెసిఆర్ చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందని, పదేండ్ల బీఆర్ఎస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగంగా కొనసాగిందన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని, వారికి కృతజ్ఞతగా తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంగా నామకరణం చేసుకున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పి అంబేద్కర్ మహాశయునికి తెలంగాణ సమాజం ఘన నివాళిన ర్పించుకున్నదన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా అత్యధిక సంఖ్యలో రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను కేసిఆర్ హయాంలో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమములో అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి. మోహసిన్ అలీ, ఎండి.మక్దూమ్ పాషా, ఎండి.షోయబ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, చౌగాని బిక్షంగౌడ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, తీరాందాసు విష్ణు, శంకర్ నాయక్, దళిత ఐక్య వేధిక వసుకుల మట్టయ్య, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు దైద సత్యం, పోలెపాక సురేందర్, దైద కిరణ్ కుమార్, దైద శరత్ కుమార్, దైద శ్రీకాంత్, కేసరపు శంకర్, కత్తుల అవినాష్, నందిపాటి నరేష్, ఉబ్బపల్లి శంకర్, దైద పవన్, ధైద వెంకటేష్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, రేగుడి ప్రతాప్, దైద సైదులు, మొండికత్తి లింగయ్య, నల్లగంతుల నాగభూషణం, శిరసనగండ్ల ఈశ్వరచారి, మండలోజు సైదాచారి, నాంపల్లి యేసు, లక్ష్మారెడ్డి, పగడాల శేఖర్, మహేష్, మురళి, మహిళలు,యువకులున్నారు.

# గురువులు భావి తరాలకు మార్గదర్శకులు



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్



ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ

**పెన్‌పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 14 (నవభూమి)** మండల పరిధిలోని దూపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిని దూపాడు అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెన్ పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ మాట్లాడుతూ అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం దురాహంకారం పై గొంతు ఎత్తిన స్వరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ అన్నారు. ధూపహాడ్ గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి జరిపినారు. కార్యక్రమంలో భాగంగా ధూపహాడ్ గ్రామములో అంబేద్కర్ నూతన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావలసిన అవసరాలను హక్కులను తెలిపిన గొప్ప మహానీయుడు అని కొనియాడారు. ప్రజలకు రిజర్వేషన్లు హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహానీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎడవెల్లి మధుబాబు, టిఎమ్ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్, టి ఎం ఎస్ ఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు రణపంగ శ్రావణ్ పూలే, ఎమ్మార్పీఎస్ నాయకులు , గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, జిల్లా శ్రీను, మాతంగి అరవిందు, గుంజ వెంకటేశ్వర్లు, నన్నెపంగ సైదులు , బి ఆర్ఎస్ మండల నాయకులు ఎరుకల చంద్రశేఖర్ గ్రామ ప్రజలు మహిళలు భారీగా పాల్గొన్నారు.



# వెలిదండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



**గరిడేపల్లి నవభూమి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వెలిదండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతరత్న చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామల్ల వెంకటి, దుగ్గి తిరపయ్య, జంగం కోటేశ్వరరావు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ఆ దూరి శీను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమ కారుల %జీూజ% కన్వీనర్ మేకల నాగేశ్వరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చనగాని సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలో నుంచి వచ్చిన రాజ్యాంగాన్ని మనము అనుభవిస్తున్నామన్నారు. బ్రిటిష్ వారి సైమన్ కమిషన్ తో చర్చించినప్పుడు భారతదేశంలో 18 సంవత్సరములు నిండిన ప్రతి స్త్రీ పురుషుడికి ఓటు హక్కు కల్పించాలని వాదించి అమలు చేయించాడు. ఆ మహాశయుడు పుణ్యమే నేడు మనము అనుభవిస్తున్న ఓటు హక్కు అన్నారు ప్రధానికైనా సామాన్యుడికైనా ఒకే ఓటు ఒకే విలువని చట్టంలో పొందుపరిచాడు. రాజ్యాంగ రచనలో అనివి వేయబడ్డ కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని, చదువుకోవడానికి సమాన అవకాశాలు కల్పించాలని ఇలా రాజ్యాంగంలో అనేక అంశాలను వెనుకబడ్డ వర్గాలకు కల్పించిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమం లో గండు యల్లయ్య, కామళ్ళ కిరణ్, మండవ వీరబాబు, గండు స్వామి, కామళ్ళ శ్రీకాంత్, చెనగాని లింగయ్య, తుళ్లూరి లూకాస్, కేశగాని అప్పయ్య, ఈసారపు నర్సయ్య, నాయుడు ,వెంకటేశ్వర్లు, గోపాల్, నర్సయ్య పాల్గొన్నారు

# డా. అంబేద్కర్ జయంతి సందర్భంగా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**గరిడేపల్లి నవభూమి** కీతవారిగూడెం గ్రామంలో బహుజన ఆశా జ్యోతి డా. అంబేద్కర్‌కి పూల మాలలు సమర్పించారు. డా. %ది=%. అంబేద్కర్ జయంతి సందర్భంగా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించామని ట్రస్ట్ అధ్యక్షులు చెన్నగాని పురుషోత్తం ఒక ప్రకటన లో తెలిపారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంకి దాతగా కీ. శే. శ్రీ చింతకాయల బక్కయ్య ధ. లక్ష్మి కాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ చింతకాయల సైదులు ధ. విజయలక్ష్మి 10 కేజీల పెరుగు ఇప్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. మునుముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టబోతుందని తెలిపారు. అందుకు మీ అందరి సహాయ సహకారాలు ఉంటాయని.మీయొక్క దీవెనలతో ముందుకు వెళ్తామని కోరుకుంతున్నాము అని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ వాలేంటర్లు గుండు రమేష్, తెలబాటి శ్రీనివాస్, బంగారు రాజేష్,మండవ నాగేశ్వరావు, భూతం నాగరాజు, పిడమర్తి అంజి, శివ,రాజు,అంబేద్కర్ యూత్ సభ్యులు సాయి,రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి అంబేద్కర్ వ్యక్తి కాదు ఒక శక్తి

**మిర్యాలగూడ** సమాజానికి అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని శక్తి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి అంబేద్కర్ స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. అనేక కష్టాలు, అవమానాలు ఎదుర్కొని తమ జాతి అభ్యున్నతి, పేద ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగం రచించారని గుర్తు చేశారు. జయంతి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించడం కాదని ఆయన చూపిన మార్గాన్ని పాలకులు అవలంబించినప్పుడే నిజమైన నివాళ్ళన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగంలోని సంక్షేమ ఫలాలు పేదలకు అందుతున్నాయన్నారు. ప్రపంచానికి బుద్ధిజం, మార్క్సిజం, అంబేద్కరిజం మాత్రమే అవసరమన్నారు. వీరి దారినే పేద ప్రజలకు నిజమైన న్యాయం అందుతుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన మార్గాన్ని ఎంచుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




వీరపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి జిల్లా నాయకులు రవినాయక్, పోలేబోయిన వరలక్ష్మి, ఆయూబ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, నాయకులు దేశిరంనాయక్, పిల్లుట్ల సైదులు, రాంచంద్రు, పాపిరెడ్డి, అరుణ, పులమ్మ, కరిమున్నిసా బేగం, శ్రీను, రామారావు, వెంకన్న, పాల్గొన్నారు

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

# బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 14:-** భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కే.శంకర్ నాయక్ లు సోమవారం పాల్గొని నివాళులర్పించారు. మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం దామరచర్ల మండల కేంద్రంలో వారి జయంతి వేడుకల్లో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో ఒకరన్నారు. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు.దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు.అంటరానితనంపై ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. జీవన శైలిలో మార్పులు రావాలి భవిష్యత్తు మారాలంటే చదువు ఒక్కటే ఆయుధమని బోధించిన



మహనీయులన్నారు.అంబేద్కర్ కేవలం ఒక జాతి, ఒక కులానికో, ఒక మతానికో చెందిన వారు కాదు భారత జాతి సంపద, వారు దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి ప్రతీ ఒక్కరు వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

**సూర్యాపేట-నవభూమి** చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. రజతోత్సవ సన్నాహక సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు జగదీశ్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న సభకు తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వైఫల్యం చెందిందని జగదీశ్ రెడ్డి అన్నారు. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ అభాసుపాలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై అన్ని రంగాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు.. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తి కాలేదని.. ఆసరా పింఛన్లు పెంచలేదని.. ఉన్న పింఛన్లు సమయానికి ఇస్తలేరని విమర్శించారు. ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోయి ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయని జగదీశ్ రెడ్డి తెలిపారు. నీళ్లు లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతో కొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుందని అన్నారు. గత పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో.. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్ట్రాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అటువంటి గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చేసుకున్నామని అన్ని రంగాల ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు.ఈ కాంగ్రెస్ పాలనలో ఇంకా మూడున్నర ఏండ్లు ఎలా బతకాలో అని అన్ని రంగాల ప్రజలు ప్రశ్నార్థకంగా ఉన్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అంతా నమ్ముతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటల కోసం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## సన్న బియ్యం మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పేదల మనసులో చెరగని ముద్ర



**గరిడేపల్లి నవభూమి** తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సూచన మేరకు లితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ,సన్నబియ్యం మంత్రిగా కెప్టెన్ ఉత్తమ్ గారిని కొనియాడుతూ..రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పేదలకు ఉచితం ఇస్తునందుకువ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్,గరిడేపల్లి మండల మాజీ జడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య,మాజీ వైస్ ఎంపీపీ మూలగుండ్ల సైదిరెడ్డి,మాజీ వార్డ్ నెంబర్ అమరవరపు ప్రేమ్,నాగేష్, హుజూర్నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నట్టే జానకయ్య, బొల్లగాని సైదులు గౌడ్,నాగేష్ గౌడ్, మూలగుండ్ల రవీందర్ రెడ్డి,గట్టికొప్పుల రాంరెడ్డి,అమరవరపు రాము,కందుకూరి కృష్ణారెడ్డి, కల్మచెరువు గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అమరవరపు గిరి,నామని శంకర్, ఆదిమల్ల గోపి, సులోచనమ్మ, రాంబాయి, స్వరూప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**కోదాడ ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు అధ్యక్షులు గడ్డం చిరంజీవి, కార్యదర్శి పద్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, సత్యనారాయణ, విక్రమ్, పులి శ్రీను, మహేష్, అక్షయ్, సరిత, గీత, మహేశ్వరి పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**కోదాడ ఏప్రిల్ 14(నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని చిమిర్యాల గ్రామం లో అంబేద్కర్ 135 వ జయంతి వేడుక సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి దుద్దేలగోపి ,పెయింటర్ కొండా రవి, కలకొండ బాలకృష్ణ, బండ్ల రాజా, కలకొండ బాబు, నందిగామ రాజశేఖర్,అమరబోయినఆనంద్, పాల్గొన్నారు.




### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్

## మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఘన నివాళి






**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, క్లబ్ వ్యవస్థాపక సభ్యులు వద్దుల సురేందర్ రెడ్డి, క్లబ్ కోశాధికారి జంగాల విజయ్ కుమార్, సభ్యులు భువనగిరి గుప్తా, నాల లక్ష్మీనరసింహారావు, శాంతన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారతదేశ సామాజిక సమానత్వానికి, ఆర్థిక, రాజకీయరంగాలలో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి నిలువెత్తు ఉదాహరణ. వారి ఆలోచనలు, ఆశయాలు ఈ రోజు యువతలో స్ఫూర్తిని నింపాలని, అందరం కలిసి వారి మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ సమానత్వ సమాజం నిర్మాణంలో భాగస్వాములం కావాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి గౌరవం, సమాజానికి సమానత్వం అనే మూల్యాలను బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితకాలం అంతా ఆచరణలో పెట్టారని, ఆయన ఆలోచనలు ఈనాటి సమాజానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయని, అంబేద్కర్ గారి జయంతిని కేవలం స్మరణార్థ దినంగా కాకుండా, సమాజంలో చైతన్యాన్ని రగిలించే ప్రేరణా పర్వంగా భావించి ఆ దిశగా పనిచేయాలని ఆయన అన్నారు.

### ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి

# బాబా సాహెబ్ అంబేద్కర్

- ◆ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు
- ◆ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 14** అంబేద్కర్ ఆశయ సాధిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పురపాలక కేంద్రంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా స్థానిక నాయకులు వివిధ సంఘాల ప్రతినిధిలో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఏ దేశంలో సాధ్యం కాని విధంగా ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ని ఆయన అన్నారు. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా రాజ్యాంగాన్ని వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ఆలోచన చేస్తుందని ఆయన అన్నారు. దీనికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన ఆశయ సాధన లక్ష్యంగా ముందుకెళుతూ అణగారిన వర్గాల సంక్షేమం వారి అభ్యున్నత సాధన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. ఇది కనుగుణంగా దేశవ్యాప్తంగా జై బాబు, జై భీమ్, జై సమిధన్ రక్షణ ధ్యేయంగా దేశవ్యాప్తంగా ఉద్యమానికి నడుము కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన తెలిపారు. ఈ రాజ్యాంగ పరిరక్షణ హక్కుల బాబాసాహెబ్ అంబేద్కర్ సాధనలో ప్రతి ఒక్కరూ పాల్గొని మన రాజ్యాంగ రక్షణ పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ అంజన్ కుమార్ రెడ్డి ఆయన కాన్సర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాలు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నల్ల నాగేశ్వర ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలోఅర్బన్ బ్యాంక్ చైర్మన్ తడకరు రమేష్,పట్టణ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్, పాక మల్లేష్ యాదవ్ , బిఆర్ఎస్ జిల్లా నాయకుల కోట మల్లారెడ్డి,మాజీ పెద్దల చక్రపాణి, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, నాయకులు పోతగల దానయ్య,కరగల్ల కుమార్, ఎర్ర బిక్షపతి, కుక్క కుమార్, ఎర్ర శంకర్, చెరుకు వెంకటేష్, ఎడ్ల లింగస్వామి, చెరుకు నరేష్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు గ్యార సందీప్ , కర్నాటి గణేష్, నాయకులు పెద్దల బాబు, పెద్దల సుధాకర్, కుక్క బాల నరసింహ, కుక్క అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



## గణపవరం గ్రామంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి



**కోదాడ ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి)**మండల పరిధిలోని గణపవరం గ్రామంలో బండి చిన కోటయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తిరపడానికి పూలమాల్లో వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు నాగ ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, మాజీ సర్పంచ్ పొట్ట విజయ కిరణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, పాపిశెట్టి సత్యం. పప్పుల మదర్,గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి జీవితా, చంద్రమౌళి, కాసాని సత్యం, కె నాగ భూషీ,బండి సైదులు, డీలర్ వెంకటరెడ్డి. శ్రీధర్ రెడ్డి, పాముల ప్రవీణ్, చెన్నారెడ్డి, జైపాల్, ఇర్ల గోపరెడ్డి, బండి సత్యం, ఇర్ల నారపరెడ్డి, పోలే దేవ, ఆత్కూరి నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**మిర్యాలగూడ నవభూమి,ఏప్రిల్ 14:**-మిర్యాలగూడ పట్టణంలో మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ,జయంతి సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వృద్ధ ఆశ్రయం సందర్శించి వృద్ధులతో ముచ్చటించి సమస్యలను తెలుసుకొని వారిని ఓదార్చి వారికి పండ్లు, పలహారాలు, దాహం తీర్చడానికి మట్టి కుండలను ఆశ్రయానికి బహుకరించారు. బహుకరించిన కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇరాపురి రామకృష్ణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా బహుజనముక్తి పార్టీ ముఖ్య శ్రేణులు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు పూల మాలలతో నివాళు లర్పించి గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా ఆయన సిద్ధాంతాలను,ఆశయాలను కూడా తూచా తప్పకుండా అమలు చేసినప్పుడే ఆయనకు సమర్పించే నిజమైన నివాళులన్నారు. కార్యక్రమంలో బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షులు చెన్నబోయిన వెంకట నరసమ్మ, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ మోహసిన్, గిరిజన నాయకులు సైదానాయక్, కిషన్ నాయక్, ఎకో నారాయణ, శిరీశాల లక్ష్మీనారాయణ, కడమంచి నరేందర్, వజ్రగిరి విజయ్ పాల్గొన్నారు.



# గురువులు భావి తరాలకు మార్గదర్శకులు







నవభూమి ఎడిటర్ అజీద్



**గరిడేపల్లి-నవభూమి:** గురువులు భావి తరానికి మార్గదర్శకులని నవభూమి ఎడిటర్ అజీద్ అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో 1982-83 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో సహాధ్యాయిగా పాల్గొన్నారు. గురువులు కఠినంగా వ్యవహారించి,విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించారని, దీని వల్ల చాలా మంది ఎదిగి ఉన్నత స్థానాలకు ఎదిగి, తమ స్కూలుకు,ఉన్నవూరికి, తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చారన్నారు.నేటి విద్యావిధానంలో ఎన్నో మార్పులు వచ్చాయని, సాంకేతిక అభివృద్ధి చెందడం, పల్లెలకు దగ్గరలో కళాశాలలు రావడంతో పల్లెటూర్లలో విద్యావంతులు పెరిగారని,మంచి ఉద్యోగాలను సంపాదించి ఉన్నత శిఖరాలను అందుకుంటున్నారన్నారు. ఇలా ఎదిగిన వారు తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేలా తమ వంతు సాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రామినేని సత్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలస్యంగానైనా పూర్వ విద్యార్థులు గుమికూడి సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని, గురువులను గుర్తుపెట్టుకొని వారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.. అనంతరం గురువులైన రామినేని సత్యం,వీరారెడ్డి, కృష్ణారెడ్డి(పీఇటీ) వెంకటేశ్వర్లును విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి,జ్ఞాపికలను అందజేశారు. ఆ తర్వాత గురువులు సైతం విద్యార్థులకు శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. తొలుత గురువులకు స్వాగత సత్కారాలు అందజేశారు. స్కూలు ఆవరణ నుంచి వేదిక వరకు విద్యార్థిలు గురువులపై పూలు చల్లుతూ మంగళవాయిద్యాలతో సాదరంగా ఆహ్వానించారు.తొలుత సహాధ్యాయి,ట్రాన్స్‌కో సీనియర్ ఎకౌంట్ ఆఫీసర్ పిన్నని కోటేశ్వరరావు గురువులను వేదికపైకి ఆహ్వానించారు. ఇటీవలే రిటైర్ట్ అయిన గురుకుల ప్రిన్సిపాల్,ఈ పాఠశాల విద్యార్థి ఆకుల భిక్షమయ్యను కూడా వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ స్వీయ పరిచయంతో పాటు మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థి కంటెం వెంకయ్యయ తెల్ల పంచె కట్టుకొని అచ్చమైన రైతు వస్త్రాధారణలో రావడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పచ్చగడ్డి కోసేటి పడుచుపిల్ల అంటూ పిన్నని కోటేశ్వరరావు,ఆయన సతీమణి ప్రభావతి చేసిన నృత్యం అందర్నీ అలరించింది. రామినేని కళావతి స్నేహితులపై ఆలపించిన గీతం కూడ అకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దూరప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు తరలివచ్చారు. మదనపల్లి నుంచి వంగాల యశోద తన భర్త కోటాచారితో ఆత్మీయ సమావేశానికి తరలివచ్చారు. నవభూమి అసిస్టెంట్ ఎడిటర్ షేక్ షహనాజ్ తన ప్రసంగంలో శ్రీశ్రీ కవితను వినిపించి, అందర్నీ అకట్టుకున్నారు. ఎన్నో మధురానుభూతులను పంచుకొని పూర్వ విద్యార్థులు తమ ఇళ్లకు తరలివెళ్తూ..మళ్లీ మళ్లీ ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించుకొని, స్నేహితులందరు కలుసుకోవాలని వీడ్కోలు పలికారు.

# అణగారిన వర్గాల ఆత్మ బంధువు అంబేద్కర్

## ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్‌నాయక్

**నల్లగొండ నవభూమి** : అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించిన ఆత్మ బంధువు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డీఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ పాల్గొని మాట్లాడారు. నిమ్న కులంలో పుట్టి ఎన్నో అవమానాలకు గురై, చదువు నేర్చుకుని అంబేద్కర్ ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని కొనియాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని, ప్రపంచ మేధావులలో ఆయన ఒకరని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసినా అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం భూ భారతి పోర్టల్‌ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఈ రోజే భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని ఆమె అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. చదువును ఆయుధంగా చేసుకుని సామాజిక మార్పు తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. అనంతరం ఎమ్మెల్సీలు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేశ్, ఇన్‌చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్, బీసీ సంఘం నాయకులు చక్రహరి రామరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.





# యునైటెడ్ యూత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**కోదాడ ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని తొగర్రాయి గ్రామ హరిజన వాడ లో ప్రపంచ మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుక దేవాలయ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీ కొండపల్లి ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి సులోచన రావు పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అని వారు అన్నారు. మన ముందు తరాలకు, పిల్లలకు కూడా అంబేద్కర్, గొప్పతనం, వారు రచించిన రాజ్యాంగం గురించి వారి గొప్పతనం గురించి చాటి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు,మాజీ వార్డు నెంబర్ , దళిత నాయకులు మరియు ,యువజన సంఘం సభ్యులు వీర బాబు, నరేందర్, కిరణ్, అరుణ్,విజయ్, నరేష్, కార్తీక్,సాయి,నాగరాజు,కొండలు,ప్రవీణ్ , అఖిల్, రాంబాబు, యశ్వంత్ సభ్యులు మరియు, మహిళలు ,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ భారత జాతి సంపద సిపిఐ నేతలు సయీుద్. వెంకన్న

**మిర్యాలగూడ నవభూమి :-** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక కులానికో, ఒక జాతి ఒక చెందినవారు కాదని భారత జాతి సంపద, దేశం గర్వించే గొప్ప నేతని సిపిఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి ఎండి.సయీుద్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న అన్నారు. అంబేద్కర్ జయంతిని సోమవారం పార్టీ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమాన వాటా కోసం తుది శ్వాస వరకు పోరాడారన్నారు. స్వపరి పాలన ఆదర్శంగా నిలవాలని లక్ష్యంగా అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారన్నారు. దామరచర్ల వేములపల్లి మండల కార్యదర్శి దీరావత్ లింగానాయక్, జిల్లా యాదగిరి. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, ఎర్రబోతు పద్మ. రహీం పాల్గొన్నారు



# ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి





**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 14:-** మిర్యాలగూడ మండలం, పట్టణంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సబ్ కలెక్టరేట్ లో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, కృష్ణయ్య ఎస్కె అబ్బాస్, ఉమేర్ బేగం, డిఎస్ఓ లస్కర్, ఎఎస్ఓ రవీందర్ రెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, హిమబిందు, జెఎలు ఎస్కే.మౌలానా, తహసిన్, శ్రావణి, ఆర్ఎ అమీరుద్దిన్, అంజి , వినోద్, పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, క్వాలిటీ కంట్రోల్ డిఇఇ లింగయ్య, ఎస్.ఎ.పాషా, టైపిస్ట్ ఫిరోజ్, చారి, క్రాంతిలు పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్, ఆర్ఐ రామక్రిష్ణ, సత్యనారాయణలు, మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెచ్ఎ ఎండీ.జాఫర్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యుత్ డివిజన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్, దళిత ఉద్యోగ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఐసిడిఎస్ అర్బన్, దామరచర్ల ప్రాజెక్టు కార్యాలయాల్లో పీఓలు ఆర్.మమత, ఎన్.చంద్రకళ తదితరులు నివాళులర్పించారు.

# పాడి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి : మంగ నర్సింహులు

**రాజాపేట, నవభూమి** : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని వైయస్సార్ గార్డెన్‌లో ఈ నెల 24న జరిగే రాష్ట్ర పాడి రైతుల సదస్సును జయప్రదం చేయాలని పాడి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నర్సింహులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రాజాపేట, రఘునాథపురం, బొందుగుల గ్రామాల్లో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రైతులు వ్యవసాయంతో పాటు రెండో ప్రధాన ఆధారంగా పాల ఉత్పత్తి చేసి జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పాడి రైతులకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. రైతులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లీటరుకు రూ.5 ప్రోత్సాహకాన్ని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. పాడి రైతుల సమస్యలను సదస్సులో చర్చించి కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్, పాడి రైతులు పాల్గొన్నారు.



# మహనీయుల తాత్విక చైతన్యంతో భాగస్వాములు కావాలి : ఇటికాల పురుషోత్తం



**నల్లగొండ నవభూమి** : సమూల మార్పునకు నాంది పలికిన మహనీయుల తాత్విక స్పృహ, చైతన్యంతో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య ఇటికాల పురుషోత్తం అన్నారు. నల్లగొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న మహనీయుల జయంతి ఉత్సవాలకు సోమవారం అంబేద్కర్ జయంతితో ముగింపు పలికారు. కార్యక్రమానికి పురుషోత్తం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోవు విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే విధాన మార్పుల దిశగా అడుగులు వేయనున్నట్లు తెలిపారు. ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆచార్యులు ఇనుకొండ తిరుమలి మాట్లాడుతూ.. పూలే, అంబేద్కర్ పోరాటం అసమానతలు రూపుమాపి ఏక జాతిగా నిలబెట్టేందుకే అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులు అడప సత్యనారాయణ మాట్లాడుతూ.. దోపిడీ, వివక్ష, అసమానతలు లేని మానవీయ ఆదర్శ సమాజం కోసం అహర్నిశలు శ్రమించిన పూలే, అంబేద్క, బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శమన్నారు. తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాల సాధనలో హేతుబద్ధ, శాస్త్రీయ దృక్పథంతో తాడిత, పీడిత అట్టడుగు పౌరల చారిత్రక వెనుకబాటుపై ప్రశ్నించాలన్నారు. నాలుగు ప్రపంచ విప్లవాల సారం, బౌద్ధ తత్వం నిండిన రాజ్యాంగం ఈ దేశ దిక్సూచిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం సాధనంగా జాతి నిర్మాణం సమగ్రత, సమ్మిళిత సమాజంకై కృషి చేయాలని కోరారు. అనంతరం ఎంజీయూ ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్య మాత్రమే ఖచ్చితమైన ఫలాలను అందించే సాధనంగానూ, విభిన్నతలను గౌరవిస్తూ, ఆరాధిస్తూ పరిపూర్ణ సమాజంగా మార్చగలదని.. మహనీయుల జీవితాలు ఇందుకు సాక్షాలన్నారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 57 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణప్రియ, ఉత్సవాల కమిటీ చైర్మన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, కన్వీనర్ డా.శ్రీదేవి, కళాశాలల ప్రిన్సిపాల్ డా. ప్రేమ్‌సాగర్, సుధారాణి, డీన్ లు ఆచార్య వసంత, ఆచార్య రేఖ, ఆచార్య సరిత, కళ్యాణి, డా.దోమల రమేశ్, సబీనా హెరాల్డ్, డా.వై. ప్రశాంతి పాల్గొన్నారు.

# పొలంలో బయటపడ్డ పురాతన శివలింగం

**చివ్వెంల, నవభూమి** : పొలం చదును చేస్తుండగా పురాతన శివలింగం బయటపడింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం తిమ్మాపురంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రణబోతు బాధిరెడ్డి తన వ్యవసాయ భూమిలో జేసీబీతో చదును చేయిస్తున్నాడు. ఈక్రమంలో పురాతన శివలింగంతో పాటు నాగపడిగ విగ్రహాలు జేసీబీకి తగలడంతో వాటిని జాగ్రత్త గా తీసి పక్కకు పెట్టి శుభ్రం చేశారు. తిమ్మాపురంతో పాటు, మోదీన్‌పురం పరిసర గ్రామాల నుంచి శివభక్తులు అక్కడకు చేరుకుని క్షీరాభిషేకం చేసి పూజలు నిర్వహించారు.

